సర్వే వివరాల ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం

ఖైరతాబాద్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ పరిధిలో ఇర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ఆన్‌లైన్ చేసే పనులు ప్రారంభమయ్యాయి. ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ సర్కిళ్లకు సంబంధించిన సర్వే ఫారాలను భద్రపరిచిన అధికారులు బుధవారం నుంచి వివరాలను కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్నారు. ప్రైవేట్ ఏజెన్సీలకు ఈ బాధ్యతలను అప్పగించగా సర్కిల్ 17లోని సర్వే వివరాలను లక్డీకాపూల్‌లోని ఐఏఎంసీ కళాశాలలో ఆన్‌లైన్ చేస్తుండగా.. సర్కిల్ 18కి చెందిన ఫారాలను షేక్‌పేటలో చేస్తున్నారు.

వృద్ధురాలి అవయవదానం.. ఐదుగురికి పునర్జన్మ


అంజమ్మ (ఫైల్)

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఓ వృద్ధురాలి అవయవదానంతో ఐదుగురికి పునర్జన్మ లభించింది. చౌటుప్పల్ మండలం తంగెడ్‌పల్లెకు చెందిన బైరు అంజమ్మ (68)కు షైకం కమ్మడంతో కిందపడిపోయింది. దీంతో ఆమెను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా మంగళవారం పరిస్థితి విషమించడంతో బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు నిర్ధారించారు. జీవన్‌దాన్ సభ్యులు అంజమ్మ కుటుంబ సభ్యులకు అవయవదానంపై అవగాహన కల్పించడంతో వారు అంగీకరించారు. కాలేయం, మూత్రపిండాలు, కార్నియాలు దానం చేయడంతో అవసరమైన వారికి అమర్చారు.

హడలెత్తిస్తోన్న వీధి కుక్కలు

- బస్తీ రోడ్లపై స్వైర విహారం
- పదుల సంఖ్యలో వీధుల్లో చేరి స్థానికులపై దాడులు
- ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తోన్న స్థానికులు


ఇందిరానగర్ బస్తీలో గుంపుగా ఉన్న వీధి కుక్కలు

బంజారాహిల్స్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కలు రోడ్లపై స్వైర విహారం చేస్తున్నాయి. వాహనాలకు అడ్డుపడటంతో పాటు పాదచారులను కరుస్తున్నాయి. పాఠశాలలకు వెళుతున్న విద్యార్థులపై దాడులు చేస్తున్నాయి. జీహెచ్‌ఎంసీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం ప్రజలు మండిపడుతున్నారు. ముఖ్యంగా జూబ్లీహిల్స్ డివిజన్‌లోని బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 2 ఇందిరానగర్‌లో నిత్యం ఇదే పరిస్థితి కనిపిస్తోంది. వీధుల్లో రాకపోకలు సాగించే వారిపై వీధి కుక్కలు దాడులు చేస్తున్నాయి. రాత్రి సమయాల్లో పదుల సంఖ్య కుక్కల రోడ్లపై చేరి స్థానికులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లోనూ పరిస్థితి ఇలానే ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

నిత్యం దాడులే..

ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండే ఉదయం, సాయంత్రం సమయాల్లో కుక్కలు వాహనాలకు అడ్డుపడుతుండటంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. గత వారం వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనంకు శునకం అడ్డుపడటంతో దాన్ని తప్పించబోయి వాహనదారుడు అదుపుతప్పి కింద పడటంతో చేతికి, కాలికి గాయాలయ్యాయి. అదే రోజు స్కూల్ విద్యార్థిని శునకాలు గాయపర్చాయి. రెండు రోజుల క్రితం శునకాలు అడ్డురావడంతో వాటిని తప్పించబోయిన కారు ఎదురుగా వస్తున్న సైకిలిస్టును ఢీకొట్టింది. అదృష్టవశాత్తు ఎవరికీ ఏం కాలేదు. ఇందిరానగర్‌కు చెందిన నలుగురు పిల్లలు తమ తల్లిదండ్రులతో కలిసి స్కూల్‌కు వెళ్తున్నారు. అక్కడ ఉన్న వీధి కుక్కలు ఒక్కసారిగా వారిపైకి ఎగబడ్డాయి. కుక్కలను చూడగానే చిన్నారులు పరుగులు పెట్టారు. దీంతో పిల్లలు మురుగునీటిలో జారిపడటంతో గాయాలయ్యాయి. మరో ఘటనలో రమేష్ అనే వ్యక్తి రాత్రి సమయంలో ఇందిరానగర్ బస్తీ నుంచి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా కుక్కలు దాడి చేశాయి. కుక్క కరవడంతో పాటు వాహనం స్కిడ్ అయ్యి కింద పడ్డ రమేష్‌కు గాయాలయ్యాయి. దీంతో అతడు ఆస్పత్రి పాలయ్యాడు.

చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి..

పాఠశాలకు వెళ్లే విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. ఇందిరానగర్‌లోని సుమారు పది వీధుల్లో పరిస్థితి ఇలానే ఉంది. కాలనీ సంక్షేమ సమితి నాయకులు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు కనీసం స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరానగర్‌తో పాటు కమలాపురికాలనీ, కృష్ణానగర్ వీధుల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఎల్లారెడ్డిగూడ, బంజారాహిల్స్ సింగాడికుంట, నందినగర్‌లో సైతం కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. రాత్రి సమయాల్లో వీధి దీపాలు వెలగకపోవడంతో చీకట్లో ప్రజలపై దాడులు చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కర్రలు తీసుకొని వెళ్లాల్సి వస్తోంది

కుక్కల బెడదతో పిల్లలు స్కూల్‌కు వెళ్లేందుకు భయపడుతున్నారు. పిల్లలను చూడగానే కుక్కలు మరింత రెచ్చిపోతున్నాయి. బయటకు వెళ్లాలంటే కర్రలు తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు వెంటనే స్పందించాలి.

\- నారాయణమ్మ, స్థానికురాలు

అధికారులు పట్టించుకోవడం లేదు

ఇందిరానగర్‌లో ఏడాది నుంచి కుక్కల బెడద తీవ్రతరం అవుతోంది. రోడ్డున పోయేవారిపై దాడులకు పాల్పడుతున్నాయి. రాత్రి వేళల్లో నిద్ర లేకుండా చేస్తున్నాయి. అనేకసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందనా లేదు.

\- ప్రభాకర్, సంక్షేమ సమితి సభ్యుడు

జల్సాల కోసం చోరీలు

- నిందితుడి అరెస్ట్
- కారు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం

చాదర్‌ఘాట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జల్సాల కోసం చోరీలు చేస్తున్న వ్యక్తిని చైతన్యపురి పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి చోరీ చేసిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు వివరాలను వెల్లడించారు. గోల్కొండ ఫోర్ట్ వద్ద నివసిస్తున్న సయ్యద్ సాహిల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడడంతో వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో వాహనాలను దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌ల పరిధుల్లో వాహనాల దొంగతనాల కేసుల్లో అరెస్ట్ అయ్యి జైలుకెళ్లాడు. అయినా అతడి తీరులో మార్పు రాలేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత మళ్లీ వాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా.. సాహిల్ దొంగిలించిన యమహా బైక్‌పై వస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. వాహన పత్రాలను చూపించకపోవడంతో అదుపులోకి తీసుకుని విచారించగా చైతన్యపురి పీఎస్ పరిధిలో రెండు వాహనాలు, దోమలగూడలో మరో రెండు, మాదాపూర్‌లో ఒక వాహనాన్ని దొంగిలించినట్టు అంగీకరించాడు. అతడి నుంచి కారు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.15 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. కాగా, సాహిల్‌పై 17 కేసులున్నాయని పోలీసులు వెల్లడించారు.


జలమండలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ సీఎం భట్టికి వినతిపత్రం ఇచ్చిన ఐఎన్‌టీయూసీ నాయకులు

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

బేగంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జలమండలి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి నేతృత్వంలో వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ ప్రతినిధులు బుధవారం డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేశారు. వేతనాల పెంపు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, హెల్త్ కార్డులు, ప్రమోషన్స్ తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన బట్టివిక్రమార్క జలమండలి కార్మికుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మొగుళ్ల రాజిరెడ్డి, చంద్రశేఖర్, సురేష్‌బాబు, భూమయ్య, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

జి.రాంరెడ్డికి నివాళి



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అంబేడ్కర్ విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు ఆచార్య జి.రాంరెడ్డి జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని వర్సిటీ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అకడమిక్ డైరెక్టర్ ప్రొ.జి.పుష్పాచక్రపాణి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొ.ఇ.సుధారాణి, ఈఎంఆర్‌సీ డైరెక్టర్ ప్రొ.వడ్డాణం శ్రీనివాస్, సీఎస్‌టీడీ డైరెక్టర్ ప్రొ.ఐ.ఆనంద్ పవార్, ప్రొ.పల్లవి కాబ్డే, ప్రొ.జి.మేరీ సునంద తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల అందజేతకు కార్పొరేటర్ హామీ


కమలానగర్ డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులను కలిసి వారి సమస్యకు త్వరలో పరిష్కారం లభిస్తుందని, పట్టాలు అందజేస్తామని వివరిస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

\- యూసుఫ్‌గూడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి)

విజయ సూచిక..!



ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ఫొటోతో కూడిన బెలూన్ చూపరులను ఆకట్టుకుంటోంది.

రేపు జేఎన్‌టీయూలో అంబేడ్కర్ వర్ధంతి

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి
- ఏర్పాట్లపై యూనివర్సిటీ డైరెక్టర్లతో చర్చించిన రిజిస్ట్రార్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఈ నెల 6న ఘనంగా నిర్వహించాలని జేఎన్‌టీయూ అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు ప్రభుత్వ పెద్దలు హాజరుకానున్నట్టు బుధవారం యూనివర్సిటీలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో రిజిస్ట్రార్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం హోదాలో భట్టి విక్రమార్క తొలిసారి జేఎన్‌టీయూకు వస్తున్నందున యూనివర్సిటీకి సంబంధించి దీర్ఘకాలంగా పరిష్కారం కాని అంశాలను ప్రస్తావించేందుకు వీలుగా జేఎన్ ఆడిటోరియంలో లేదా వీఐపీ లాంజ్‌లో సమావేశం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు రిజిస్ట్రార్ సూచించారు. అలాగే, డిప్యూటీ సీఎంకు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో ఘనంగా(చప్పట్లతో) స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలకు ఆ బాధ్యతలు అప్పగించారు.

డ్రైవర్ల కేటాయింపులో వివక్ష..

సమావేశం ముగుస్తుండగా యూనివర్సిటీలో డైరెక్టర్ల కార్లకు డ్రైవర్లను కేటాయించే విషయమై రిజిస్ట్రార్ వివక్ష కనబరుస్తున్నారంటూ కొందరు డైరెక్టర్లు ఆరోపణలు చేశారు. వాదోపవాదాలు తారాస్థాయికి చేరడంతో ప్రశాంతంగా మొదలైన సమావేశం కాస్తా రసాభాసగా మారింది. వర్సిటీ రెక్టార్ జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింపజేయడంతో కాసేపటికి గొడవ సద్దుమణిగింది. కాగా, రిజిస్ట్రార్ ఏర్పాటు చేసిన సమావేశానికి నలుగురు డైరెక్టర్లు గైర్హాజరయ్యారు.



సమావేశంలో అభివాదం చేస్తున్న బీసీ-ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి నాయకులు

బీసీ-ఏ కులాల సమస్యలను పరిష్కరించాలి

- ప్రభుత్వానికి బీసీ-ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి విజ్ఞప్తి

పంజాగుట్ట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీ-ఏ కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బీసీ-ఏ కులాల హక్కుల పరిరక్షణ సమితి ప్రభుత్వాన్ని కోరింది. సమితి గౌరవ అధ్యక్షుడు ప్రొఫెసర్ బాగయ్య అధ్యక్షతన బుధవారం లక్డీకాపూల్‌లో జరిగిన సమావేశంలో పలు విషయాలపై చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ-ఎ కులాల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఎంఎస్ నరహరి, ఉపాధ్యక్షుడు గడప శ్రీహరి, కార్యదర్శి ముత్యాల నరసింహులు, అధికార ప్రతినిధి కంటే రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్.. ద్విచక్రవాహనాలపైకి దూసుకెళ్లిన కారు

- రెండు వాహనాలు ధ్వంసం


నిందితుడు సఫ్రాన్ మహమూద్



ప్రమాదానికి కారణమైన కారు

మంగళ్‌హాట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిలోఫర్ కేఫ్ వద్ద ఇటీవల ర్యాష్ డ్రైవింగ్ కారణంగా ఎనిమిది మంది గాయపడిన సంఘటన మరువక ముందే మల్లేపల్లిలో మరో సంఘటన జరిగింది. కళాశాల వద్దకు అతివేగంగా వచ్చిన ఓ కారు ఏకంగా వాహనాలపైకి దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళ్తే.. టోలీచౌకి సెవన్‌టూంబ్స్ రోడ్డులోని గుషన్ ఈ సర్దార్ వద్ద నివాసం ఉండే సఫ్రాన్ మహమూద్ (19) బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలో మల్లేపల్లిలోని అన్వర్ ఉల్ ఉలూం కళాశాల వద్దకు తన హోండా సిటీ కారులో అత్యంత వేగంగా వచ్చాడు. కళాశాల ముందు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ద్విచక్రవాహనాలు పార్కు చేసి ఉన్నాయి. ఇంతలో కారు అతివేగంగా వచ్చి బ్రేక్ వేయడంతో స్థానిక యువకులు ఒక్కసారిగా కారు వైపునకు పరుగులు తీశారు. దీంతో ఆందోళనకు గురైన సఫ్రాన్ మహమూద్ వెంటనే రివర్స్ గేరు వేసి అతి వేగంగా కారును మరోమారు నడిపాడు. దీంతో రెండు ద్విచక్రవాహనాలపైకి కారు దూసుకెళ్లడంతో ధ్వంసమయ్యాయి. అనంతరం కారును ఆపకుండా అక్కడి నుంచి ఉడాయించాడు. దీంతో కళాశాల విద్యార్థులు హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కారు నంబర్ ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. కారు అద్దాలకు నల్ల స్టిక్కర్లు ఉండడంతో లోపలి వారిని చూడలేదని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే నిలోఫర్ ఘటన మరువక ముందే మరో ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్స్ పేరుతో బురిడీ

- నగరవాసి నుంచి రూ. 1.7 లక్షలు కొట్టేసిన నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోత): క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్ల పేరుతో మోసపూరితమైన లింకులు పంపిన సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన వ్యక్తి ఫోన్ హ్యాక్ చేసి రూ.1.77 లక్షలు కొల్లగొట్టారు. పోలీసుల వివరాల మేరకు.. నగరానికి చెందిన 32 ఏళ్ల వ్యక్తికి గుర్తు తెలియని నంబర్ నుంచి ఓ లింక్ వచ్చింది. క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్స్ అని ఉండటంతో బాధితుడు ఆ లింకుపై క్లిక్ చేశాడు. వెంటనే ఫోన్‌లో ఆర్‌బీఐ రివార్డ్స్ యాప్ ఇన్‌స్టాల్ అయింది. అందులో సూచించిన విధంగా క్రెడిట్ కార్డు వివరాలు నమోదు చేసి వెంటవెంటనే వచ్చిన ఓటీపీలను ఎంటర్ చేశాడు. అనంతరం నిమిషాల వ్యవధిలోనే అతని క్రెడిట్ కార్డు నుంచి రూ.1,77,580 డెబిట్ అయ్యాయి. కార్డు నుంచి డబ్బులు డెబిట్ అయినట్లు గుర్తించిన బాధితుడు వెంటనే సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ రవిశేఖర్ రెడ్డి తదితరులు

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి

- రవిశేఖర్ రెడ్డి

పంజాగుట్ట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని ఏపీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ పీవీ రవిశేఖర్ రెడ్డి అన్నారు. పజా విజయోత్సవాల్లో భాగంగా బుధవారం వెంగళరావు నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక యువతతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు.సంవత్సర కాలంలో 55,143 ఉద్యోగ నియామకాలు చేపట్టి సీఎం రికార్డు సృష్టించారని ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ కాల్స్ సాధారణ కాల్స్‌గా మార్పు

- నిందితుడి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఇతర దేశాల ఫోన్ కాల్స్‌ను సాధారణ కాల్స్‌గా మార్చి టెలికాం సంస్థలను మోసం చేస్తున్న సంస్థపై కేపీహెచ్‌బీ పోలీసులు దాడిచేసి నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నారు. విదేశీ కాల్స్‌ను రౌట్ చేస్తూ సాధారణ కాల్స్‌లా మార్చుతున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికాం సంస్థ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు మంజీరామాల్‌లో సంస్థను నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. సర్వర్ సాయంతో విదేశీ కాల్స్‌ను రౌట్ చేస్తున్నట్లు గుర్తించారు. అయితే నిర్వాహకుడు తనకు ఈ మోసంతో ఎలాంటి సంబంధం లేదని, సర్వర్‌ను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు ఇలా చేసి ఉంటారని విచారణలో వెల్లడించాడు. దాంతో కేపీహెచ్‌బీ పోలీసులు సాంకేతిక ఆధారాలను సేకరించే పనిలో పడ్డారు.

యూకే వర్క్ పర్మిట్ పేరుతో మోసం

- కన్సల్టెన్సీ నిర్వాహకుడి అరెస్ట్

బర్కత్‌పుర, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి):యూకే వెళ్లడానికి వర్క్ పర్మిట్ ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన ఓ కన్సల్టెన్సీ యాజమానిని కాచిగూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కాచిగూడ పీఎస్ డీఐ సురేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అంబర్‌పేటకు చెందిన వెల్లంకి సాయి కిరణ్ (38) వెల్లంకి ఓవర్సీస్ కన్సల్టెన్సీ ఏర్పాటు చేసి యూకే వెళ్లడానికి వర్క్ పర్మిట్ ఇప్పిస్తానని పలువురి వద్ద డబ్బులు వసూలు చేశాడు. కాచిగూడకు చెందిన సుప్రియ, విష్ణువు యూకే వర్క్ పర్మిట్ కోసం సాయికిరణ్‌కు రూ.17.50 లక్షలు ఇచ్చారు. డబ్బులు తీసుకున్న తర్వాత వర్క్‌పర్మిట్ ఇప్పించలేదు. మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా సాయికిరణ్‌పై కేసు నమోదుచేసి బుధవారం రాత్రి అరెస్ట్ చేసినట్లు డీఐ సురేష్‌కుమార్ తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం



పీర్జాదిగూడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యమయ్యారు. బోడుప్పల్‌లో నివాసం ఉంటున్న బాలకృష్ణ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా అతడు మద్యానికి బానిస కావడంతో పాటు మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. బంధువుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో బాలకృష్ణ భార్య హేమలత బుధవారం అతని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

వెస్ట్ బాలాజీహిల్స్‌లో..



వెస్ట్ బాలాజీహిల్స్‌లో నివసించే మహేందర్ తన భార్యతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. బుధవారం మహేందర్ భార్య శిరీష మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి తదితరులు

పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

బేగంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వ హయాంలో జలమండలిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం సంజీవరెడ్డి నేతృత్వంలో వాటర్ వర్క్స్, సివరేజీ కంగారు యూనియన్ ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసి వినతిపత్రం అందజేశారు. జలమండలిలో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ క్రమబద్ధీకరించి, హెల్త్‌కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని వారు డిప్యూటీ సీఎంను కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చినట్టు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మొగుళ్ల రాజిరెడ్డి, చంద్రశేఖర్, సురేష్‌బాబు, భూమయ్య, రామరాజు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ప్రభుకుమార్‌గౌడ్ తదితరులు

మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు సహకరించండి

బోయినపల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వచ్చే యేడాది జనవరి 4, 5 తేదీలలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్టు జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఆర్.ప్రభుకుమార్‌గౌడ్ తెలిపారు. జిల్లాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేసి, అథ్లెటిక్స్ పోటీలకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. అవసరమైన సహాయ, సహకారాలు అందజేసి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం అయ్యేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు విజయలక్ష్మీ, సునీల్, సురేందర్ పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సామల హేమ

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

బౌద్ధనగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కార్పొరేటర్ సామల హేమ అన్నారు. బుధవారం సీతాఫల్‌మండిలోని ప్రభుత్వ పాఠశాలను కార్పొరేటర్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన కార్పొరేటర్, మధ్యాహ్నం భోజనం బాగుందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మధురానగర్‌కాలనీలో కమ్యూనిటీహాలులో జరుగుతున్న మూడో అంతస్తు పనులను కార్పొరేటర్ హేమ పరిశీలించారు. దాదాపు రూ. 40 లక్షలతో పనులను చేపడుతున్నామని చెప్పారు.

రేణుకా ఎల్లమ్మ, గడీల మైసమ్మ విగ్రహాల ప్రాణప్రతిష్ట

బోయిన్‌పల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ 1వ వార్డు బోయినపల్లి చిన్నతోకట్టలో రేణుకా ఎల్లమ్మ, గడీల మైసమ్మ విగ్రహాల ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలను మూడో రోజూ ఆలయ కమిటీ సభ్యులు అంగరంగా వైభవంగా నిర్వహించారు. బుధవారం వేద మంత్రాలు, మంళవాయిద్యాల మధ్య యంత్రప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, తీర్థప్రసాద్, అన్నప్రసాద వితరణ పండిత ఆశీర్వాచనం తదితర కార్యక్రమాలు జరిగాయి. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, సామల రాఘవరెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. చిన్నతోకట్ట, బోయిన్‌పల్లి చుట్టు పక్కల ప్రాంతాల భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు కొండల్ యాదవ్, ముఖేష్ యాదవ్, జయకుమార్, అశోక్ ముదిరాజ్, రాజేష్, క్రాంతి, పరమేశ్, స్థానిక నేతలు ముప్పిడి మధుకర్, అరుణ్ యాదవ్, లక్ష్మణ్ గౌడ్, విజయ్ కుమార్, సాయి, ముదిరాజ్ పాల్గొన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు

జల్సాల కోసం చోరీలు.. నిందితుడి అరెస్ట్

చాదర్‌ఘాట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జల్సాల కోసం చోరీలు చేస్తున్న వ్యక్తిని చైతన్యపురి పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి చోరీ చేసిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు వివరాలు వెల్లడించారు. గోల్కొండ ఫోర్ట్ వద్ద నివసిస్తున్న సయ్యద్ సాహిల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడడంతో వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో వాహనాలను దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌ల పరిధుల్లో వాహనాల దొంగతనాల కేసుల్లో అరెస్ట్ అయి జైలుకెళ్లాడు. అయినా అతడి తీరులో మార్పు రాలేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత వాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా.. సాహిల్ దొంగిలించిన యమహా బైక్‌పై వస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. వాహనపత్రాలను చూపించకపోవడంతో అదుపులోకి తీసుకుని విచారించారు. చైతన్యపురి పీఎస్ పరిధిలో రెండు, దోమలగూడలో రెండు, మాదాపూర్‌లో ఒక వాహనాన్ని దొంగిలించినట్టు అంగీకరించాడు. అతడి నుంచి కారు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 15 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. సాహిల్‌పై 17 కేసులున్నాయన్నారు. క్రైం ఇన్‌స్పెక్టర్ గురుస్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అన్నదాన ప్రభువే..

- కన్యకాపరమేశ్వరీ ఆలయంలో
- రోజూ 500 నుంచి 600 మంది స్వాములకు భిక్ష



అయ్యప్ప స్వాములకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

రాంగోపాల్‌పేట్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): అయ్యప్ప నామస్మరణతో లష్కర్ ప్రాంతం మారుమోగింది. ఎక్కడ చూసినా పడిపూజలతో సందడి వాతావరణం కనిపించింది. పెద్దసంఖ్యలో హాజరవుతున్న అయ్యప్పలు శరణు ఘోష అంటూ భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. అయ్యప్ప మాల ధరించిన భక్తులు మండలం(41 రోజులు) పూజలు నిర్వహించి, కేరళలోని శబరిమలకు వెళ్లి అయ్యప్పస్వామిని దర్శనం చేసుకుంటారు. 41 రోజుల పాటు మాలాధారణ చేసిన అయ్యప్పస్వాములు అత్యంత కఠినమైన నియమాలను పాటించాల్సి ఉంటుంది. వారు తీసుకునే భోజనం విషయం లో ఎన్నో నియమనిష్ఠలు పాటించాల్సి ఉంటుంది. అయ్యప్పస్వాములు ఎక్కడ పడితే అక్కడ ఆహారాన్ని స్వీకరించడం కుదరదు. వంటలలో ఉల్లి,గడ్డ వెల్లుల్లి లేకుండా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. దాంతో వివిధ ప్రాంతాలలో అయ్యప్పస్వాముల నియమాలకు భంగం వాటిల్లకుండా రోజు కొందరు స్వాములు పడిపూజలు నిర్వహిస్తుండగా మరికొంత మంది మహాపడిపూజల పేరిట స్వాములకు భిక్ష (అన్నదానం, అల్పాహారం)ను ఏర్పాటు చేస్తుంటారు.

సికింద్రాబాద్ ఆవుల మందలో...

సికింద్రాబాద్ ఆవుల మందలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో సోమ ఆనంద్, కోపూరి వెంకటేష్, తెలుకుంట వెంకటనారాయణల అధ్వర్యంలో సికింద్రాబాద్ అయ్యప్ప భక్తసమాజం, శ్రీధర్మశాస్త్ర భక్త బృందం సికింద్రాబాద్ వారు పాతికేళ్లుగా రోజూ 500 నుంచి 600 మంది అయ్యప్ప మాలధారులకు భిక్షను ఏర్పాటు చేస్తున్నారు. నవంబర్ 25 నుంచి జనవరి 4 వరకు స్వాములకు స్వీట్, పులిహోర, ఓ కూర, సాంబార్, పచ్చడి, మజ్జిగ, అప్పడాలతో కూడిన భిక్షను మధ్యాహ్నం 12 గంటలకు, రాత్రి 8 గంటలకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు.

పెద్దపాదం వద్ద రెండు రోజులపాటు అన్నదానం



అయ్యప్పస్వాములు శబరిమలయాత్రకు వెళ్తుండగా మార్గమధ్యంలో భోజనానికి ఇబ్బందులు పడుతున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కొప్పూరి వెంకటేష్, ప్రఫూల్ టక్కర్, నాలచర్ల శ్రీనివాస్, చందా శ్రీనివాస్, ఎర్రం సురేష్ మేమంతా బృందంగా ఏర్పడ్డాం. ప్రతి సంవత్సరం శబరిమల పెద్దపాదం వద్ద రెండు రోజులపాటు 40వేల మంది అయ్యప్పలకు అన్నదానం చేస్తున్నాం. అంతకుముందు సికింద్రాబాద్‌లో ముగ్గురు సభ్యులతో అయ్యప్ప సేవాసమితి అధ్వర్యంలో అయ్యప్పలకు భిక్ష ఏర్పాటు చేసేవారు. వారిలో ఒక సభ్యుడు విరమించుకోగా, మా మిత్రబృందాన్ని సంప్రదించగా, పాతికేళ్ళుగా అన్నదానం చేస్తున్నాం. ప్రతియేటా సోమసుందరం వీధిలోని విశ్వకర్మ సంఘంలో మహాపడి పూజ నిర్వహించేవారం. ప్రస్తుతం సికింద్రాబాద్ కీస్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్నాము.

\- తెలుకుంట వెంకటనారాయణ, నిర్వాహక స్వామి

15 ఏళ్లుగా ఇక్కడే భిక్ష



తెల్లవారుజామునే స్నానమాచరించి, పూజలు చేసి ఆలయలకు వెళ్తున్నాం. ఉద్యోగాలు చేస్తున్న కార్యాలయాలలో భిక్షకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్వాముల ఇబ్బందులను గుర్తించిన ఆవుల మందలోని కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో మండలం రోజులు భిక్ష (అన్నప్రసాదాన్ని) ఏర్పాటు చేస్తున్నారు. 15 ఏళ్లుగా ఇక్కడ భిక్షకు వస్తున్నాను. నిర్వాహకులు స్వాములకు భక్తితో అన్నప్రసాదాన్ని వడ్డిస్తుంటారు. అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులకు ధన్యవాదాలు.

\- డాకి అశోక్, అయ్యప్ప మాలదారుడు

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం: శ్రీగణేష్



మహిళా గ్రూపు సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

మారేడుపల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. బుధవారం మారేడుపల్లి మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్‌లో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించారు. మహిళల స్వయం సహాయక గ్రూపులకు ప్రభుత్వం ఇచ్చే వడ్డీలేని రుణాలను ఎమ్మెల్యే శ్రీగణేష్ పంపిణీ చేశారు. మొత్తం 24 గ్రూపులకు చెందిన 240 మంది మహిళలకు మొత్తం రూ. 2.36 కోట్ల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తూ, వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేస్తుందని అన్నారు. తెలంగాణలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారి కాళ్ల మీద వారు నిలబడి కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మహిళలు స్వయంగా ఎదగడానికి రుణాలు అందజేసి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నదన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి, మెప్మా అధికారి ప్రకాష్, బోర్డు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ చౌహాన్, నాయకులు ముప్పిడి మధుకర్, బద్రీనాథ్, సంకీ రవీందర్, సి.వైష్ణవి, శ్యాంసుందర్‌రెడ్డి, గౌరీశంకర్, నందికంటి రవి, బ్యాంకు అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా చూస్తా: ఎమ్మెల్యే

తిరుమలగిరి డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): తిరుమలగిరి జీవిత బీమా కార్యాలయం సమీపంలోని జేఎస్‌ఎస్‌యూఆర్‌ఎస్ కాలనీలో బుధవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ పవర్ బోర్‌వెల్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు బోర్‌వెల్ మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. నీటి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి: నార్త్‌జోన్ డీసీపీ



సెయింట్ ప్యాట్రిక్ స్కూల్‌లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న నార్త్‌జోన్ డీసీపీ రేష్మీ పెరుమాళ్

అడ్డగుట్ట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నార్త్‌జోన్ డీసీపీ రేష్మీ పెరుమాళ్ సూచించారు. తెలియని ఫోన్‌నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించవద్దన్నారు. వాట్సాప్‌లలో వచ్చే లింక్‌లను ఓపెన్ చేస్తే తెలియకుండానే మోసపోతామని డీసీపీ అన్నారు. బుధవారం సెయింట్ ప్యాట్రిక్ హైస్కూల్‌లో 'సైబర్‌నేరాలు, వ్యక్తిగత సెక్యూరిటీ' అంశం పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ రేష్మీ పెరుమాళ్ సైబర్ నేరాలు, వ్యక్తిగత సెక్యూరిటీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సాధ్యమైనంత వరకు విద్యకు సంబంధించిన అంశాలను మాత్రమే ఇంటర్‌నెట్‌లో పరిశోధించాలని అన్నారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి వివరాలు అడిగితే ఇవ్వద్దని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో స్కూలు ప్రిన్సిపాల్ ఎలాయా, గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, సీఐ నరేష్ పాల్గొన్నారు.


ర్యాష్ డ్రైవింగ్..

- బైకులపై దూసుకెళ్లిన కారు
- రెండు వాహనాలు ధ్వంసం



కారు నడిపిన సఫ్రాన్ మహమూద్

మంగళ్‌హట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిలోఫర్ కేఫ్ వద్ద ఇటీవల ర్యాష్‌డ్రైవింగ్ కారణంగా ఎనిమిది మంది గాయపడిన సంఘటన మరవక ముందే మల్లేపల్లిలో మరో సంఘటన జరిగింది. కళాశాల వద్దకు అతివేగంగా వచ్చిన ఓ కారు ఏకంగా వాహనాలపైకి దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళ్తే.. టోలీచౌకి సెవన్‌టూంబ్స్ రోడ్డులోని గుషన్ ఈ సర్దార్ వద్ద నివాసం ఉండే సఫ్రాన్ మహమూద్(19) బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలో మల్లేపల్లిలోని అన్వర్ ఉల్ ఉలూం కళాశాల వద్దకు తన హోండా సిటీ కారులో అత్యంత వేగంగా వచ్చాడు. కళాశాల ముందు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ద్విచక్రవాహనాలు పార్కు చేసి ఉన్నాయి. ఇంతలో కారు అతివేగంగా వచ్చి బ్రేక్ వేయడంతో స్థానిక యువకులు ఒక్కసారిగా కారువైపునకు పరుగులు తీశారు. దీంతో ఆందోళనకు గురైన సఫ్రాన్ మహమూద్ వెంటనే రివర్స్ గేరు వేసి అతివేగంగా కారును మరోమారు నడిపాడు. రెండు ద్విచక్రవాహనాలపైకి కారు దూసుకెళ్లడంతో ధ్వంసమయ్యాయి. అనంతరం కారును ఆపకుండా అక్కడి నుంచి ఉడాయించాడు. దీంతో కళాశాల విద్యార్థులు హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కారు నంబర్ ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. కారు అద్దాలకు నల్ల స్టిక్కర్లు ఉండడంతో లోపలి వారిని చూడలేదని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.



ప్రమాదానికి కారణమైన కారు

రేపు జేఎన్‌టీయూలో అంబేడ్కర్ వర్ధంతి

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ఏర్పాట్లపై యూనివర్సిటీ డైరెక్టర్లతో చర్చించిన రిజిస్ట్రార్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలని జేఎన్‌టీయూ అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు ప్రభుత్వ పెద్దలు హాజరుకానున్నట్టు బుధవారం యూనివర్సిటీలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో రిజిస్ట్రార్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం హోదాలో భట్టి విక్రమార్క తొలిసారి జేఎన్‌టీయూకు వస్తున్నందున యూనివర్సిటీకి సంబంధించి దీర్ఘకాలంగా పరిష్కారం కాని అంశాలను ప్రస్తావించేందుకు వీలుగా జేఎన్ ఆడిటోరియంలో లేదా వీఐపీ లాంజ్‌లో సమావేశం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు రిజిస్ట్రార్ సూచించారు. అలాగే, డిప్యూటీ సీఎంకు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో ఘనంగా(చప్పట్లతో) స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలకు ఆ బాధ్యతలు అప్పగించారు.

డ్రైవర్ల కేటాయింపులో వివక్ష..


సమావేశం ముగుస్తుండగా యూనివర్సిటీలో డైరెక్టర్ల కార్లకు డ్రైవర్లను కేటాయించే విషయమై రిజిస్ట్రార్ వివక్ష కనబరుస్తున్నారంటూ కొందరు డైరెక్టర్లు ఆరోపణలు చేశారు. వాదోపవాదాలు తారాస్థాయికి చేరడంతో ప్రశాంతంగా మొదలైన సమావేశం కాస్తా రసాభాసగా మారింది. వర్సిటీ రెక్టార్ జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింపజేయడంతో కాసేపటికి గొడవ సద్దుమణిగింది. కాగా, రిజిస్ట్రార్ ఏర్పాటు చేసిన సమావేశానికి నలుగురు డైరెక్టర్లు గైర్హాజరయ్యారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం

పీర్జాదిగూడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురు అదృశ్యమయ్యారు. బోడుప్పల్‌లో నివాసం ఉంటున్న బాలకృష్ణ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా అతడు మద్యానికి బానిస కావడంతో పాటు మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. బంధువుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో బాలకృష్ణ భార్య హేమలత బుధవారం అతని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు మేడిపల్లి పోలీసులు తెలిపారు.



భార్యతో గొడవ పడి..



వెస్ట్ బాలాజీహిల్స్‌లో నివసించే మహేందర్ తన భార్యతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. బుధవారం మహేందర్ భార్య శిరీష మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా ఘంటసాల జయంతి

చిలకలగూడ, డిసెంబరు. 4(ఆంధ్రజ్యోతి): దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్‌నిలయం ఆడిటోరియంలో లలిత కళాసమితి ఆధ్వర్యంలో బుధవారం అమరగాయకుడు ఘంటసాల 102వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా 'పాడుతా తీయగా' పేరుతో ఘంటసాల సం గీతవిభావరి నిర్వహించారు. తొలుత ఘంటసాలి చిత్రపటాకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాయకుడు. డీఏ.మిత్ర ఘంటసాల పాడిన పాటలను పద్యాలు,శ్లోకాలు, రాగ, భావయుక్తంగా పాడి ఆహూతుల కరతాళ ధ్వనులందుకున్నారు. గాయనీగాయకులు సురేఖమూర్తి, రామాచారి, వినోద్‌బాబు, విజయలక్ష్మి తమ గాత్రంతో అలరించారు. సమితి ఉపాధ్యక్షుడు రవి.పి.పాడి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. లిటిల్ మ్యూజిషియన్ అకాడమీ, సంగీత్ సితారే ఆర్కెస్ట్రా వాయిద్య సహకారం అందజేశారు. సమితి మాజీ కార్యదర్శి మంత్రి భుజంగరావు వందన సమర్పణ చేసారు. కార్యక్రమంలో మెకానికల్ ఇంజనీర్ మధుసూదన్, బ్రహ్మానందం పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాలకమండలి సభ్యుడు వెంకటేశ్వర్లు

6న శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ

పాలకమండలి ప్రమాణ స్వీకారం

మారేడుపల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లిలోని శ్రీసుబ్రహ్మణేశ్వరస్వామి ఆలయ పాలకమండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని ఈ నెల 6న నిర్వహించనున్నట్లు పాలక మండలి సభ్యులు రేపాల వెంటకేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆలయ ఆవరణలో విలేకరుల సమావేశంలో నూతన పాలకమండలి సభ్యుల పేర్లను ఆయన వెల్లడించారు. పాలక మండలి సభ్యులుగా రేపాల వెంకటేశ్వర్లు, పి.నర్సింగరావు, ఎం.రామ్మోహన్, కె.పరమేష్, కె.పద్మజ, పి.బాలరాజ్, పి.శ్రీనివాస్, ఎక్స్ ఆఫిషియో మెంబర్‌గా టి.రాజేశ్వర శర్మ పేర్లను ప్రకటించారు. ఈ నెల 6వ తేదీన చైర్మన్ ఎన్నిక జరుగుతుందని తెలిపారు.

నేడు సికింద్రాబాద్

జింఖానా గ్రౌండ్స్‌లో 2కే రన్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రజాపాలనా విజయోత్సవాల్లో భాగంగా గురువారం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో 2కే రన్ నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఉదయం గంటలకు రన్ ఉంటుందని.. ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రవిప్రసాద్‌గౌడ్

బౌద్ధనగర్, డిసెంబరు4(ఆంధ్రజ్యోతి): హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్ విమర్శించారు. బుధవారం వారాసిగూడలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6 అబద్ధాలు, 66 మోసాలతో ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టినగతే కాంగ్రెస్‌కు పడుతుందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



చిలకలగూడలో ఫుట్‌పాత్‌పై, డబ్బా కొట్లు తోపుడుబండ్లను తొలగిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

బౌద్ధనగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): చిలకలగూడలో ఫుట్‌పాత్ ఆక్రమణలను బుధవారం ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. రోప్ ఆపరేషన్‌లో భాగంగా చిలకలగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు ఫుట్‌పాత్‌లపై అక్రమంగా ఏర్పాటుచేసిన డబ్బాలు, తోపుడుబండ్లు, షెడ్డులను తొలగించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై పార్కింగ్ చేసిన వాహనాలకు చలానాలు విధించారు.



మాట్లాడుతున్న దుకాణాలు కోల్పోయిన బాధితులు

స్పెషల్ డ్రైవ్‌కు సహకరిస్తాం

భక్తులకు ఇబ్బందులు కలిగించొద్దు

బోయినపల్లి, డిసెంబరు4(ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న స్పెషల్ డ్రైవ్‌లకు సహకరిస్తాం, ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ మక్కల సత్యనారాయణ పోలీసు అధికారులను కోరారు. ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో బోయినపల్లి మార్కెట్‌యార్డ్ వద్ద రోడ్డు పక్కన ఫుట్‌పాత్‌లపై దుకాణాలను తొలగించారు. దాంతో బాధితులు బుధవారం కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజయ్యనగర్ కూరగాయల మార్కెట్లో 20 ఏళ్ల క్రితమే శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయం ఉన్నదని, ఆలయాలకు వచ్చే భక్తుల వాహనాలను ఖాళీస్థలంలో పార్కు చేయకుండా స్పెషల్ డ్రైవ్ పేరుతో ట్రాఫిక్ పోలీసులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. గతంలో ఇదే సంఘటనపై ఎమ్మెల్యే, ట్రాఫిక్ ఏసీపీకి సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆలయం వద్ద అన్నదానం చేసేటప్పుడు భక్తులకు ఇబ్బంది కలిగించవద్దని విజ్ఞప్తి చేశారు.